చిన్నకథ

కమల పెళ్లికి పూలచెట్లకు నీళ్లు పోస్తూ వుంది. మంటోళ్లో నుండి పనివాళ్లు కనబడ్డారు. వాళ్లతో గట్టిగా మాట్లాడుతూ వుంటం వినబడింది. "ఏమండీ! ఇంకా ఇంట్లో కూర్చుని మంచి పిల్లగా? ఇవ్వాళ పెద్దపాళెం నుండి అమ్మాయిని చూడ్డానికి వాళ్లెవరో వస్తారు. వాళ్లు వస్తారు. ఇంట్లో ఒక పనివుపు లేదాయె! నేనన్నది చూసుకోను. అమ్మాయిని కాస్త శుభ్రంగా తయారు చెయ్యి, అలంకరించుకుని వుండు. త్వరగా వెళ్లి కాఫీపొడి, చక్కెర, ఏవైనా పలహారాలు, తాంబూలం తీసుకురండి.

కమలకు చప్పున గుర్తుకు వచ్చింది పెద్ద పాపాలేం కాదు. రైతు కొడుకులు. లిటరేట్ అని గుంటూరులో కొత్తగా ప్రాక్టీసు పెట్టాడట. పేరు రామమోహన్—పేరెంత బాగుంది! మనిషిగూడా అంత అందంగా వుంటాడ ట. ఇంటికి వెళ్లకు నీళ్లు పోస్తూ ఆలోచిస్తూ వుంటే పిల్లకంగా లక్ష్మి చాలా అదృష్టవంతురాలు. కమలక్కని చూపు చూస్తే, ఈ సంబంధం ఖాయం కావచ్చు. కుదిరితే లక్ష్మి బాగా సుఖపడుతుంది. నాజూకైన భర్త, అంతస్తుగల కుటుంబం. బస్తీలో జీవితం. మరి ఇక కావలసిందేముంది? వెళ్లకి అల్లా గుణాలే ఈ సంబంధం విజయం అతికించినట్లుంటుంది. ఇంట్లో పేటుగులు చూస్తుంది. పీకల్లను బ్రతుకుగోల పెడుతూ వుండే లక్ష్మికి. కమల ప్రవర్తనకు సామర్థ్యము వుంది లక్ష్మికి.

కమల ఇంట్లో ఎంత దాబుసరిపిల్ల! ఇస్త్రీ చీర కట్టుకుంటుంటే ఎంత అందం! వాకిలి ఇట్టలు తేలేదను. ఆ రోజు మర్యాదలకు మానేస్తుంది గాని, ఇంట్లో ఇట్టనంటే కట్టదు. ఒంట్లో ఎంత బాగుగా వుండేవాళ్లకే, పుధరయం సాయంత్రం మీద జడ వేసుకుంటుంది. ఇంటి పెద్ద కొత్తవాళ్లు వస్తే ఇక దాని ఆటవేసు కుంటుంది

ఆ సంతలో ప్రాలుమాలి అమ్మ (నవతి తల్లి) గూడ అప్పుడప్పుడు ఇలా అంటూ వుంటుంది. నాన్నగారితో—నేను పాలుగోపారం పెయిలయ్యినప్పుడు ఇట్లాగే జరిగింది. నవతమ్మ నాకు "పదు వెళ్ళండు, ఇంట్లోనే వుండిపోతది, మ్యాచ్‌లు మానెయ్యమనండి" అని నాన్నగారికి ప్రతిపాదించింది. అప్పుడు నాన్న నన్ను వెనక్కేసుకొని మాట్లాడారా? ఏం, లేదే! ఆ ప్రతిపాదనని బలపరచలేదనుకో, కాని, పూరకున్నారుగా! నాటకాల్లో చెప్పినట్లు, 'మౌన మంగీకార మూచకం'

శ్రీ

కనమలూరు విశ్వనాథం

అయి, ఇప్పుడు ఆ ప్రతిపాదనేగా అమలుజరుపబడుతూ వుంది. నిరుడు ఏం జరిగింది? లక్ష్మి ఇదో పారంలో ఫెయిలయి కూర్చునింది. ఏ 'ప్రతిపాదన' లేదు; నాన్నగారు మాటాడలేదు.

ఇంతెందుకు? నా పెళ్లి విషయం గూడ ఇంతేగా. నాలుగేళ్ల నుండి నాన్న నాకు సంబంధాలు తెస్తూనే వున్నాడు. కుదిర్తే, ఇద్దరికి ఒకే సారి జరిగిం దనిపించాలని, పాపం, నాన్నగారికి. నవతమ్మ ముందు నాకు జరిపించేయమంటుంది. ఆమె వుద్దేశం ఎవ్వరికి తెలీదు,- నేనే గ్రహించగలిగినప్పుడు, నాన్నగారు కనుక్కోలేరేమిటి? అయిందంతే అయిందని మూడు ముళ్లు నాకు వెయ్యించిన తర్వాత, తాపీగా అన్ని లాంఛనాలతో అట్టహాసంగా కూతురు పెళ్లి జరిపించవచ్చు అని చేమే ఆడుద్దా. నాన్నగారిని ఒప్పించి, బలవంతం అన్, పాలం, పగలు వున్నప్పుడే లక్ష్మికి ఇప్పించవచ్చు అని లోలోపల ప్లాన్లు. ఏమైనా, నాన్న 'రెండో భార్య భర్త' గదా! సరేనని ఒప్పుకొన్నాడే గాని, "కాదు, ఇద్దరికీ ఒకేసారి పెళ్లిళ్లు చేసేయాలి" అని ధైర్యంగా చెప్పగలిగాడా?

నేను పుట్టిన లగ్నం మంచిది కాదు. నేలబడిన తక్షణమే కన్నతల్లిని మట్టిపాలు చేశాను. ఆ పాపం అనుభవిస్తూనే వున్నా. తల్లి దగ్గర వుండే చనువు లేక నా స్వభావమే ఒక రకమైపోయింది. నలుగురిలో నిలిచి మాట్లాడడానికి, తిరగడానికి గూడ అధైర్యం; అందువలన భయం; ఏదీ నాచేత కాదేమో అని భీతి; అందరికంటే తక్కువనే; పనికిరాని అనుమర్మురాలని అనుమానం; కష్టనష్టాలు చెప్పుకోడానికి జంకు—ఇవన్నీ నాకు తెలియకుండా నాలో బాటుకొనిపోయాయి. అందుచేత మనుషులని తప్పించుకొని తిరుగుతూ వుంటా. ఇంటికి వచ్చిన బంధువులు, ఎరిగిన వాళ్లు, నామీద జాలిపడి నన్ను గురించి విచారించుకోడ్డి, నా గుండె పిరికిదై పోతూ వుంది.

సంబంధాలవాళ్లు నన్ను చూడ్డానికి వస్తారు, చూస్తారు. నిర్భయంగా, చలాకీగా తిరుగుతూ వున్న లక్ష్మిని గూడ చూస్తారు. పెళ్లి 'లక్ష్మిని అయితే చేసుకుంటాం' అని ఉత్తరాలు రాస్తారు. తత్ఫలితం ఒకసారా, రెండుసార్లా! ఈ నాలుగేళ్లుగా జరుగుతూనే వుంది. ఈ కోరుకోని అవమానం. ఇదే సాకుగా, నవతితల్లి లక్ష్మిని పొగుడ్తూ నన్ను "నలుగురిలోకి రాకుండా దాక్కుంటావేం?" అని మందలిస్తూ వుంటుంది, నాన్నగారు కూడా ఆ సందర్భంలో చీవాట్లు పెట్టుతూ వుంటారు. అబ్బ! తలుచుకుంటే ఎంత బాధ! నే కేం ఏదేదాన్ని? సరాసరి పెరట్లోకి వెళ్లి పూలచెట్లు దాపున కూర్చొని నిశ్శబ్దంగా క్రుంగి క్రుంగి ఏడ్చుకొనేదాన్ని. నన్ను కని మరణించిన అమ్మ రూపాన్ని ఊహించుకొని కుమిలేదాన్ని...

ఇంకా గుర్తుంది. మొన్న దసరా పండుగ అప్పుడు ఒకరోజు అమ్మ (నవతితల్లి), లక్ష్మి ప్రక్క ఏదిలో రాజేశ్వరమ్మగా రింటి కెళ్లారు, బొమ్మల కొలువు చూడ్డానికి. ఇక్కడే కూర్చొని పూలచెట్లు పాదులు తవ్వుతున్నా. 'అమ్మా! కమలా' అని పిలిచారు నాన్నగారు పెరట్లోకి వస్తూ. నెమక్కి తిరిగి చూశా. నాన్న ముఖం ఏదో దిగాలుగా వుంది. ఏదో చెప్పరాని బాధతో కుమిలుతున్నారు. నాకు జంకు గదా. "ఏంనాన్నా" అని మెల్లగా అన్నా, ఎదుట నిల్చుకొని.

"కమలా నే నొక విషయం చెబుతా. నన్నేం అనుకోవుగదూ, తల్లీ!.....నీ పెళ్లికి అంతరాయాలు చూస్తూనే వున్నాను. నువ్వేం అనుకోకుంటే, నే నిట్లా నిశ్చయించుకొన్నాను: ముందు ల.....క్ష్మి.....కి చేసి, తర్వాత.....నీకు....." అని గాద్గదిక స్వరంతో, కళ్ల నీళ్లు కార్చుతూ అన్నారు.

నాకే తెలియకుండా 'నాన్నా!' అని నాన్నగారి మీద పడి, వెక్కి వెక్కి ఏడ్చాను. పాపం, నాన్నకు నన్ను చెప్పాలి గుండె పగిలినట్లుయిందేమో! నా తల నిమురూ, దుఃఖపూరితమైన ఆవేశంతో "తల్లీ, కమలా! మా తల్లి గదూ! ఏడవకమ్మా! నన్ను మన్నించమ్మా! నీవైంత బాధపెట్టాను తల్లీ!.....నీ మంచికోసమే అలా చేయదలిచాను కాని, నీ కేం ద్రోహం తలపెట్టలేదు తల్లీ! లక్ష్మికి గనక పెళ్లయితే, తర్వాత నీకు మంచి సంబంధం తేలానుకొన్నా నమ్మా.....పోనీలే, తల్లీ! నీకు కష్టంగా వున్న పని చేయను. నన్ను మన్నించమ్మా, నన్నేం అనుకోవద్దమ్మా. నీకే ముందు గొప్ప సంబంధం తెస్తా తల్లీ! నీ అమ్మలేని కొరత లేకుండ చేస్తానమ్మా....." అని ఇంకా ఏదేదో గొప్ప తప్పుచేసి పశ్చాత్తాప పడేవాని వలె మాట్లాడుతున్నారు. నేను భరించలేక పోయాను, నా నాన్నగారి బ్రదయావేదనని.

"నాన్నా! అలాగే చేయండి, నాకేం కొదవ లేదు. లక్ష్మికే ముందు తెయ్యండి. లక్ష్మి సూత్రం నా పెళ్లిలు గదా. దానికి తగిన గొప్ప సంబంధం తెచ్చి పెళ్లి చేసిపెట్టండి. నాకూ సంతోషమే. తర్వాతనే నా విషయం గూడ్దురు గాని" అని చెప్పాను.....

ఈ సంగతి తన గత చరిత్రను తలపోసుకుంటూ, కమల పాదులు సాలలో పారేంతవరకు నీళ్లు పోస్తూ వుంది. పెట్లకు. పాలకు పాలే నీళ్లు తగ కాస్తుంది అడిపినది. ఆలోచన లగిపోయింది. తన ప్రక్కన ఏవరో ఉన్నట్లు గమనించింది కమల. ఎవరో బస్తా పెద్ద మనుష్యులుగా వున్నవారు. ఎవరో బస్తా పెద్ద మనుష్యులుగా వున్నవారు. దిగబడుతుంది కమల తలెత్తి చూచేసరి చూచింది. ఆమె నవ్వుతూనే నిల్చుని చూస్తూ వుంది. మెరవుపులో కన్నతల్లి గుర్తు వచ్చింది. తనకు తెలియని ఏదో బంధం ఆమెతో వుందనిపించింది. ఇదివరకే తడిగా వున్న కళ్లవెంబడి నీళ్లు ఉరుకుతూండగా, రెండు చేతులు జోడించి, 'అమ్మా' అని ఆ మాతన వ్యక్తి దగ్గరకు నడచింది కమల.

"ఏం తల్లీ? నీకేం భయం? ఎందు కేడుస్తున్నావు?.....చెప్పమ్మా" అంటూ కమల చేతులు పట్టుకొంది, ఆ యువరిచితురాలు. 'ఈమె ఎవరు? ఎందు కీలా నన్ను చూస్తూ వుంది? అమ్మేనా?.....ఇదేం భ్రమా?" అని ఆయోమయ స్థితిలో తత్తరపాటైన మనస్సుతో చిత్రపరవోయి చూస్తూన్న కమలను "కమలా" నీలువస్తూ నాన్నగారు వచ్చారు. "లక్ష్మిని చూడ్డానికి వచ్చారమ్మా వీరు. మాటా డుతూ వుండు" అని నాన్న చెప్పి పోయారు, తన పనిమీద.

కమలకు భ్రమ మాయమైంది. తన పూర్వ స్థితి వచ్చింది. వీరికి గుండె తిరిగి తన్ను చేరుకుంది. జంకుగా, భయంగా చరచర తన గదిలోకి వెళ్లిపోయింది. కొంతసేపటికి నాన్నగారు కమల గదిలోకివచ్చి, "అమ్మాయిగూ వచ్చినవాళ్లెవరో వచ్చి లక్ష్మిని అలంకరించి కూచోబెట్టి ఇంట్లో హడావిడిగా వుంటే నువ్వెందు కిలా వున్నావు? మంచి పీర కట్టుకొని, హాల్లోకి రారాదూ..... కే కాఫీ పట్టుకొని హాల్లోకి రా, మరి, మీ అమ్మ ఒక్కతె ఇన్ని పనులెలా చూసుకుంటుంది?" అని బ్రతిమిలాడారు. నాన్నగారి మాట కాదనలేక కమల కేవి పేరే దున్నుల వేసుకొని, అరకొర మనస్సుతో కాఫీ ట్రే పట్టుకొని హాల్లోకి వచ్చింది బింకంగా. కుర్చీలో కూర్చొని వున్న యువకుడిని చూసి, నిజంగా కమలకు కాళ్లు, చేతులు వణకాయి. అతడేమో నాజూగ్గా, ఎర్రగా వున్నాడనుకొంది. ఆదృష్టం పండి, దేవుడనుగ్రహిస్తే, చెల్లెలు సుఖపడుతుం దనుకొంటూ లక్ష్మిని ప్రేమతో చూస్తూ, తన గదికి వెళ్లిపోయింది. కాఫీల తర్వాత లక్ష్మిని చూడ్డానికి వచ్చిన పెద్దామె తన గదికి వచ్చి 'వస్తా నమ్మాయి' అని చెప్పింది. కమల తల వంచుకొని 'మంచిదండీ' అని నమస్కరించింది. వాళ్ల నాన్న గూడా బస్సు స్టాండు వరకు వెళ్లారు.

సాయంత్రం పూజా మందిరంలో దీపం పెట్టి, లక్ష్మిదేవి పూజ చేసుకొని తాపీగా పెరట్లోకి వచ్చింది కమల. కొత్తగా నాటిన పూల మొక్కలను గమనిస్తూ వుంది. అప్పుడే చీకటి పడుతోంది. నాన్నగారు వచ్చినట్టు అలికిడయింది. 'కమలా' అని పిల్చారు నాన్నగారు. ప్రథమంగా పూసిన లోజాపూలను కోస్తూవున్న కమల 'ఏం, నాన్నా!!' అని మెల్లగా అంటూ వెనక్కు తిరిగింది. "ఇప్పుడు మన యింటికి వచ్చిన పెద్దామెను మాశావుకదా?"

"ఆ."

"నిన్ను చాలా మెచ్చుకుంటూ వుంటమ్మా! వాళ్ల బ్బాయి గూడా నిన్ను ఇష్టపడ్డాడు. నిన్నే చేసుకుంటా నన్నారు....."

కమల తన్ను తానే నమ్మలేకపోయింది. పిరికి గుండె పిల్ల! "నాన్నా, నిజమేనా?" అంటూ నాన్నగారి పాదాలపైన వాలిపోయింది. నాన్నగారు మాట్లాడలేదు. పీటపైన కూర్చొని వున్న యువకుడిని చూసి, తల ఆడిస్తూ "అవును తల్లీ! అవును. నిన్నే చేసుకుంటాడట.....ఇదంతా నీ అమ్మ గదమ్మా" అన్నారు.

కమలకు మాట "అమ్మ తల్లి" అనగానే కన్నీళ్లు పర్లాయి. ఆమె చేతులో నుండి నాన్నగారి పాదాలమీద జడిసి రోజాపూలలో "అమ్మ"ని చూడ్డానికి వచ్చిన పెద్ద ముత్తయిదువు చిరునవ్వు కనపడింది.

పదహేడవ వ్యాసం:

"నా స్మృతి పథంలో...."

మామిడి చెట్టును అల్లుకొన్నది
మాధవీ లతొకటి
యేమా రెండిటి ప్రేమ సంపదా
లుంతింతనుకోలేమూ

చూడలేక పాపిష్ఠి తుపానూ
పూడబీకె లతనూ
మోదంబుపోయూ మామిడి చెట్టూ
మొగడు వేలేసి

ముచ్చటైన ఆకులు కాయలనే
వెచ్చని కన్నీళ్లోప్పీ
వచ్చనాకులా బొమ్మరింటిలో
పండొక్కటి రాల్చీ

మామిడి చెట్టూ మాధవి లతతో
మాయలో గలసింది
కామిత మిచ్చే మామిడిపండూ
కవులకు మిగిలింది!

—బసవరాజు అప్పారావు

త్రాళ్ళమహిళలను మొదటి ఎర్రాయం చూచినప్పుడు చాలా ఆశ్చర్యంగనిపించింది. నాకు ఒక్కడికేకాదు, నాతో ఉన్న నలుగురు రైల్వేగురు స్నేహితులకు కూడా, అంత మనస్తాపకరంగా లేకపోయింది. ఆ తుచ్ఛ ఒక ఆంగ్ల రచయిత అన్నాడు: గగన తునుమునుమీ మన జీవితో రాలితే మనకు తగని ఆశ్చర్యంగం కలుగుతుందని, మనం ఆప్యాయతతో పోల్చుతగ్గ ఆదర్శం ఇక వుండదు కాబట్టి. ఆ రచయిత ఉద్దేశ్యంలో, స్వర్గంలో ఎక్కడో పరిమళభరితమైన ఒక కప్ కాఫీ ఉంటుందట. ఆ కాఫీ పరిమళాన్ని మనస్సులో భావించుకుంటూ, తన్నెళ్లారుతూ, ఇక్కడ మనం రోజూ త్రాగే కాఫీని అనందిస్తూ ఉంటామట. భూలోకంలో మనకు లభించే ఎంత మంచి కాఫీ అయినా, ఆ ఆదర్శ కాఫీ రుచికి కాస్త తక్కువగానే ఉంటుంది, ఎప్పటికీ. అంచేతనే, ఆ ఆదర్శం పోల్చుకుంటూ ఇప్పటి అనుభవాన్ని అనందిస్తూ ఉంటాము. ఒకవేళ, విధివశాన, స్వర్గంలో పరిమళరహిత ఆ కాఫీయే మనకు లభించివేస్తే ఆ తరువాత ఇక ఎంత మంచి కాఫీని కూడా మనం ఆస్వాదించి అనందించవేమటః పోల్చుకోడానికి ఆదర్శం లేదు కాబట్టి, ఇది ఎంతో నిజమనిపించింది. మన పూపాలోకంలోని తాజమహాల్‌కూ కట్టెదుట కూచుని చేలువరాతి రమ్య హర్మ్యానికి ఎంతో తేడా ఉంది.

అంతేగాక, మేము తాజ్‌మహాల్‌ను మొదటిసారి చూచినవేళ కూడా అటువంటిది. శీతాకాలం కదా, మిట్ట మధ్యాహ్నమైనా ఫరవా లేదని మంచి ఎండలో వెళ్లాము. వెళ్తరంతా ఆ చలువ రాతిపై ప్రతిఫలించి కళ్లు మిరుమిట్లు గొలిపాయి. ఈ తప్పును దిద్దుకొనే నిమిత్తం రాత్రి శీత వెన్నెలలో మళ్లీ ఒకసారి వెళ్లాము. చాలా ఆనందించాము. జీవితంలో ఎన్నడూ మరపురాని క్రొత్త అనుభూతి తనలో మెదిలి, తన్ను కదిలించి వేసింది. ఇదివరకే తడిగా వున్న కళ్లవెంబడి నీళ్లు ఉరుకుతూండగా, రెండు చేతులు జోడించి, 'అమ్మా' అని ఆ మాతన వ్యక్తి దగ్గరకు నడచింది కమల.

"ఏం తల్లీ? నీకేం భయం? ఎందు కేడుస్తున్నావు?.....చెప్పమ్మా" అంటూ కమల చేతులు పట్టుకొంది, ఆ యువరిచితురాలు. 'ఈమె ఎవరు? ఎందు కీలా నన్ను చూస్తూ వుంది? అమ్మేనా?.....ఇదేం భ్రమా?" అని అయోమయ స్థితిలో తత్తరపాటైన మనస్సుతో చిత్రపరవోయి చూస్తూన్న కమలను "కమలా" నీలువస్తూ నాన్నగారు వచ్చారు. "లక్ష్మిని చూడ్డానికి వచ్చారమ్మా వీరు. మాటా డుతూ వుండు" అని నాన్న చెప్పి పోయారు, తన పనిమీద.

కమలకు భ్రమ మాయమైంది. తన పూర్వ స్థితి వచ్చింది. పిరికి గుండె తిరిగి తన్ను చేరుకుంది. జంకుగా, భయంగా చరచర తన గదిలోకి వెళ్లిపోయింది. కొంతసేపటికి నాన్నగారు కమల గదిలోకివచ్చి, "అమ్మాయిగూ వచ్చినవాళ్లెవరో వచ్చి లక్ష్మిని అలంకరించి కూచోబెట్టి ఇంట్లో హడావిడిగా వుంటే నువ్వెందు కిలా వున్నావు? మంచి పీర కట్టుకొని, హాల్లోకి రారాదూ..... కే కాఫీ పట్టుకొని హాల్లోకి రా, మరి, మీ అమ్మ ఒక్కతె ఇన్ని పనులెలా చూసుకుంటుంది?" అని బ్రతిమిలాడారు. నాన్నగారి మాట కాదనలేక కమల కేవి పేరే దున్నుల వేసుకొని, అరకొర మనస్సుతో కాఫీ ట్రే పట్టుకొని హాల్లోకి వచ్చింది బింకంగా. కుర్చీలో కూర్చొని వున్న యువకుడిని చూసి, నిజంగా కమలకు కాళ్లు, చేతులు వణకాయి. అతడేమో నాజూగ్గా, ఎర్రగా వున్నాడనుకొంది. అదృష్టం పండి, దేవుడనుగ్రహిస్తే, చెల్లెలు సుఖపడుతుం దనుకొంటూ లక్ష్మిని ప్రేమతో చూస్తూ, తన గదికి వెళ్లిపోయింది. కాఫీల తర్వాత లక్ష్మిని చూడ్డానికి వచ్చిన పెద్దామె తన గదికి వచ్చి 'వస్తా నమ్మాయి' అని చెప్పింది. కమల తల వంచుకొని 'మంచిదండీ' అని నమస్కరించింది. వాళ్ల నాన్న గూడా బస్సు స్టాండు వరకు వెళ్లారు.

సాయంత్రం పూజా మందిరంలో దీపం పెట్టి, లక్ష్మిదేవి పూజ చేసుకొని తాపీగా పెరట్లోకి వచ్చింది కమల. కొత్తగా నాటిన పూల మొక్కలను గమనిస్తూ వుంది. అప్పుడే చీకటి పడుతోంది. నాన్నగారు వచ్చినట్టు అలికిడయింది. 'కమలా' అని పిల్చారు నాన్నగారు. ప్రథమంగా పూసిన లోజాపూలను కోస్తూవున్న కమల 'ఏం, నాన్నా!!' అని మెల్లగా అంటూ వెనక్కు తిరిగింది. "ఇప్పుడు మన యింటికి వచ్చిన పెద్దామెను మాశావుకదా?"

"ఆ."

"నిన్ను చాలా మెచ్చుకుంటూ వుంటమ్మా! వాళ్ల బ్బాయి గూడా నిన్ను ఇష్టపడ్డాడు. నిన్నే చేసుకుంటా నన్నారు....."

కమల తన్ను తానే నమ్మలేకపోయింది, పిరికి గుండె పిల్ల! "నాన్నా, నిజమేనా?" అంటూ నాన్నగారి పాదాలపైన వాలిపోయింది. నాన్నగారు మాట్లాడలేదు. పీటపైన కూర్చొని వున్న యువకుడిని చూసి, తల ఆడిస్తూ "అవును తల్లీ! అవును. నిన్నే చేసుకుంటాడట.....ఇదంతా నీ అమ్మ గదమ్మా" అన్నారు.

కమలకు మాట "అమ్మ తల్లి" అనగానే కన్నీళ్లు పర్లాయి. ఆమె చేతులో నుండి నాన్నగారి పాదాలమీద జడిసి రోజాపూలలో "అమ్మ"ని చూడ్డానికి వచ్చిన పెద్ద ముత్తయిదువు చిరునవ్వు కనపడింది.

శ్రీ ఆచంట జానకిరామ్

భరిణె లోంచి కాస్త రంగ కనపుపొడి అడిగి పుచ్చుకున్నాను. తాళాలిచ్చి పదిరూపాయలు కున్నాను: ముంతాజ్ సమాధి వద్ద అభించిన ఈ తందన పొడిని, కాశీ వద్ద దొరిన గంగ మట్టి లోనూ, బుద్ధ గయ వద్ద మహాబోధి తరువు నుండి కోసిన రావియాకు లోనూ, శ్రీరంగం రంగనాథస్వామి హుండీలు మీద నుండి సంతరించిన లక్ష్మీ స్వరూపమైన శ్రీ తందన ముద్ర లోనూ, కన్యాకుమారి వద్ద ఆ కాన్యతబ్బాయి చారిణి ముఖమునకు పూసిన పారిజాతరాగం లోనూ, కలిపి, ఒక దంతపు పేటికలో దాచి వుంచి.

అయితే, ఒక మరుపరాని గుణపాఠంగా ఇంతటి మధుర స్మృతిలో నా మిళితమై ఉంటుంది ఒక భయంకర దృశ్యము. ఆ మధ్యాహ్నము మేము అయిదుగురమూ మొదటిసారి ఆ దివ్యభవనం చుట్టూ తిరిగి వస్తూఉండగా, ఎడమ వైపున వున్న, పెద్ద మూడు తాళ్ల ఎత్తు స్తంభంలాంటి గోపురం వీరదనుంచి చూచాము మా కంటే ముందు ఆ గోపురాగ్రాన్ని చేరిన పిచ్చిమనిషి ఎవరో అమాంతంగా క్రిందకు దూకి తల పగిలిన దృశ్యము. ఇప్పటికీ, తలుచుకుంటే భయమేస్తుంది. స్వచ్ఛమైన ఆ చలువ రాతి నేలపైన ఇంత మేత, ఎర్రని రక్తం. ఆరక్తం మధ్య ప్రకాశించిన ఆ తల. భువన మోహనమైన సౌందర్య స్వరూపంతోపాటు ఈ భయానకదృశ్యం మనకు తూనే ఉంటుంది మనోవీధిని స్థిరంగా. అప్పుతంతో పాటు హెచ్చరికలాంటి! ఎంతటి మానసిక వ్యధనల్ల వెర్రెత్తిపోయి క్రిందికి దూకాడో ఆ నిర్భాగ్యుడు పాపము అని చాలా భాధపడ్డాము. దరిమలాను తాజ్‌మహల్‌ను చూడడానికి మళ్లా మళ్లా అవకాశం కలిగినా, వెళ్ల బుద్ధ యేయదు కాదు. ఒక్కసారి మాత్రం స్నేహితురాలిని సంతోషపెట్టడం కోసం తీసుకువెళ్లాను, పండు వెన్నెలలో అనేసు అక్కడకు. ఎంత వద్దనుకున్నా ఆ విషాద సంఘటన గురించి అనేలో చెప్పక తప్పనది కాదు. అనే "అబ్బా!" అని గుండెపై చేయి వేసుకున్నప్పటి గాజుల చప్పుడు ఇప్పటికీ వినిపిస్తూ ఉంటుంది, ఏదో హెచ్చరికలా!

* * * *

ఈ ఉత్తర హిందూదేశ యాత్రతో మేము ఐదుగురము టుపాల్‌రావ్ మిరాజ్ చందానీ, వజా భాయి శుక్ల, భాస్కర వనిక్కర్, నారాయణ అయ్యర్, నేను. ఆ సంవత్సరం జనవరి నెలలో వారణాశిలో జరుగుతున్న సైన్స్ కాంగ్రెస్‌కు వెళుతూ తోవలో బొంబాయి, బరోడా, అబూ పర్వతం, జయపూర్—ఈ వూళ్ళు చూస్తూ ఆగ్రా చేరాము. బెంగుళూరు ఇన్‌స్టిట్యూట్‌లో కృషి చేస్తున్న వారు ఏరోటా ఈ సైన్స్ కాంగ్రెస్‌కి వెళ్లి అక్కడ తమ కృషి ఫలితాల గురించి ఇతరులతో చర్చిస్తూ, ఇతరులు చేస్తున్న కృషి గురించి తాము తెలుసుకుంటూ ఉంటారు. ఈ యాత్రలలో మా మొదటి మజిలీ బొంబాయి.

చిన్నప్పుడు మదనపల్లిలో నాతో కలిసి చదువుకున్న సింధీ యువకుడు భవనాని స్టేషన్‌కు వచ్చి మమ్మల్ని తమ ఇంటికి తీసుకువెళ్లాడు.

స్టేషన్ అవరణ దాటేమా లేదో, ఎదుట కార్‌లో వెళుతూ కుపోత్మా గాంధి, బులాభాయి దేశాయ్, మనీబెన్ పటేల్ ప్రత్యక్ష మయ్యారు. "ఆరుగో గాంధిజీ!" అని కేక వేశాడు శుక్ల. చేతులెత్తి నమస్కరించడానికి కూడా వ్యవధి లేకుండా వారి కార్ మా ముందు నుంచి వెళ్లిపోయింది. మహాత్ముని ఆ నవ్వు ముఖం మాత్రం ఇప్పటికీ తాండవిస్తుంది మనోవీధిని. "ఉదయమే వైదాంతంలో పెద్ద సభ జరుగుతోంది, అక్కడకు వెళుతున్నారు" అన్నాడు శుక్ల.

శుక్ల, తను వాళ్ల అన్నగారి ఇంటికి వెళ్లాడు. పీర్‌చందానీ ఆ వూళ్లో వున్న బంధువుల ఇంటికి వెళ్లాడు. వనిక్కర్, నారాయణఅయ్యర్, నేనూ భవనానీతో వెళ్లాము. అతను మమ్మల్ని ఎంతో ఆదరించాడు. ఏదేళ్లకిద్దా ఎక్కువై ఉంటుంది నేనూ ఇద్దరమూ మదనపల్లెలో కలిసి ఉండి. నవ్వులా తోచింది. జీవితంలో ఓ సదేళ్లు తక్కువలేట్టనిపించింది.

సింధీల భోజనం మనకు కొంత సంలా సంలాంది. అప్పటిలోనూ తీసే. అప్పం కూడా ఇంత నెయ్యి, బాలుపప్పు, ద్రాక్షపళ్లు, ఇంత సందడార చేసి వండుతారు. మరీ తియ్యగా ఉండకుండా కాలోలు, నాలుగు లవంగ మొగ్గలు అడ్డ వేస్తారు. వారి ఊరగాయలు కూడా తియ్యగానే ఉంటాయి. "మా వూళ్లో మిరపకాయలు కూడా తియ్యగానే ఉంటాయనుకుంటాం" అన్నాడు నవ్వుతూ. "మరి అదేంటంటే అంత ఓపిక ఉన్నది" అన్నాడు భాస్కర వనిక్కర్.

మధ్యాహ్నం మేమంతా ఎలిఫెంటా గుహలు చూడడానికి వెళ్లాము, పడవ్ రేవులో మరుపువ్వులు తెచ్చి అమ్మేవాడు ప్రతిఉదయమూ," అన్నాడు. పీర్‌చందానీ వెళ్లబారుతూ ఆమెఅన్నాడు: "అతనిని ఎలా మరచిపోగలం!!" అని. ఇలాంటి మాటలు ఏ భాషలోనైనా ఎంతో అందంగా వుంటాయి. గుజరాతీ భాషలో మరీ ఆప్యాయంగా ఉన్నాయి. కొంతసేపు పూర్వ స్మృతులు నెమరు వేశాక, పురుషోత్తమదాస్ శేఠ నుంచుని అతి దీనంగా నాకేసి చూస్తూ, "ఏమి అనుకోవద్దు, నేను వెంటనే గవర్నమెంట్ హౌస్‌కు వెళ్లాలి. లేడీ విల్లింగ్‌డన్ నన్ను రమ్మని కబురు చేసింది. వెళ్లక తప్పదు. మా తమ్ముడు నరేంద్రుడు నీతో కలిసి భోంచేస్తాడు. కార్ వంపుతా. నిన్ను రైలు ఎక్కించి వస్తాడు" అన్నాడు. "ఏమిటి అనుకోవుకదూ" అని మళ్లీ అన్నాడు. "అబ్బే నరేంద్రుడు కూడా నాకు స్నేహితుడుగా! నువ్వు వెంటనే వెళ్లు" అన్నాను. అన్నగారు సిలువగా లోపలినుంచి నరేంద్రుడు వచ్చి నన్ను కలుసుకున్నాడు.

నరేంద్రదాస్‌ను కూడా నేను బాగా ఎరుగుదును. అతను తరువాత రెండువ.మాజేల్లు వరనగా ఆదయార్‌లో కన్వెన్షన్‌కు వచ్చేవాడు. ఒక పర్యాయం అతనితోకూడా, మిస్సెస్ జిన్నా కూడా వచ్చింది. మిసెస్ జిన్నా వింతమనిషి. చాలా అందమైన దుస్తులు ధరించేది. కాని, ఆమె మెడలో ఆభరణంగా పాసును ధరించేది. బంగారపు పాసు కాదు; నజీబమైన ప్రాకుతూన్న పాము! ఎలాచ్చి బాగుపాము కాదు, విషసర్పము కాదు. పెంపుడు పాము. మనవాళ్ళు మాటిమాటికి మెళ్లో కానులపేరు నర్దుకున్నట్టు ఆమె మాటి మాటికీ ఆ పామును నర్దుతూ ఉండేది మెడ చుట్టూ. కాలేజీ పిల్లలకంటరికీ ఈ దృశ్యం బలే గమ్మత్తుగా వుండేది.

"లక్షాధికారైన అవనమన్నమె గాని, మెరుగు బంగారంబు మింగబోదు" అనే కవి వచనం నిజమే గాని, అది అమర్చే విధంలో వుంటుంది తేడా, మనకీ, వారికీ. మంట కొంతభాగం ముందు చేసికుంటారు, పూరీలు మనం వెళ్లి, పీటమీద కూర్చున్నాకనే సొంస్తారు. వేడి వేడి వేలిబుడగలతో ఆవిరిగుమ్ముతూన్న పూరీలు వడ్డిస్తారు. పకాణి గింజలు, బంగాళాదుంపలు కలిపిన వేపుడూ అంతే. ముట్టుగుంటే వెయ్యి తుర్రుమంటుంది. వెయ్యి కడుక్కోడానికి వెళితే, ముగ్గురు పరిచారకు లుంటారు మందువాళ్లే: గులాబీ అత్తరు కలిపిన గోరువెచ్చని నీరు వెయిమీద పోస్తాడు ఒక బకతను; కమ్మారి నబ్బు చేతికి అందిస్తాడు ఒక తను; తుడుచుకోడానికి, పట్టెవేళ్ల అత్తరు వల్లిన పాకింటి మడత చేతి తువ్వాలు అందిస్తాడు మూడో అతను.

ఇటు నడవలోకి వచ్చేసరికి, బంగారపు పువ్వులు తాపిన వెండి పళ్లెంలో కర్పూరపు విడెములోను, ఇంకో పళ్లెంలో ద్రాక్షగుత్తులతోను, ప్రత్యక్షమైంది కుసుమాబెన్. "ఆయన యిప్పుడు వెళ్లి పోవడమేమిటి? రెస్టారెంట్లు ఉండమనరాదా మన ఇంట" అన్నది మరదిలో.

మాధవరం విలేటా ఒకపెద్ద బండిలో వెళ్లేవాడను నేను స్నేహితుని రోల్స్‌రాయిస్ కార్‌లోంచి దిగాను జొంబాలాల కొలాబాస్టేషన్ వద్ద, కట్టిక నైభోగం అనుకుంటూ.

* * * *

ఒరేడా, నైనూర్ లాగ ఉంటుందో, నైనూరే బరోడా లాగ ఉంటుందో చెప్పలేము. గయక్‌వాడ్ తన ప్రధాన నగరం అమరపురిలా వుండాలని ఎంతో అందంగా నిర్మించాడు. బరోడాను చూచి వచ్చి నైనూర్‌ని తమ్మవగిచారు నైనూర్ దివాన్. ఎంతో విశాలమైన వీధులు, ఎటు చూచినా అందమైన భవనాలు, సుందరమైన ఆరామాలు, తోట గేటుకూడా భారతీయ సంప్రదాయంలోనే చెక్కబడి వుంది. రెండు రోజులు తాపీగా వుండి చూడవలసిన ఆ వూరు ఒక వాలుగు గంటలలో చూచి మళ్లా రైలుకు బయలుదేరారు, మా వాళ్లు. నాకు కోపం వచ్చింది కూడా, అంత చప్పున వెళ్లిపోవడంవల్ల, కాని తాను వేసిన కైన్‌కోటేబుల్ ప్రకారం అంతకంటే ఎక్కువ వ్యవధిలేకపోయింది. కాశికి చేరేముందు మేము చూడవలసిన చోట్లు ఇంకా చాలా ఉన్నాయి. ఐతే, ఇక్కడ ఒక వింత జరిగింది.

రైలు ఎక్కి కూచున్నాక, ఇంక ఒక క్షణంలో రైలు కదలబోతుం